అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 22 డిసెంబర్ 2024 పేజీలు : 04

మైనార్టీ కార్పొరేషన్ కి రూ.152 కోట్ల నిధులు మంజూరు

- క్రీస్తు బోధనలు అనుసరణీయం - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

చిన్నారికి కేక్ తినిపిస్తున్న మంత్రి సవితమ్మ దృశ్యం

పుట్టపర్తి (కలెక్టరేట్), డిసెంబర్ 21, ప్రభాతవార్త

మైనారిటీలసంక్షేమంకోసం కూటమి ప్రభుత్వం రూ. 152కోట్ల నిధులు మంజూరుచేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోనే పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో దిశ (డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ కో ఆర్డినేట్, మానిటరింగ్ కమిటీ) సమావేశంలో మంత్రివర్యులు పాల్గొన్నారు. సమావేశానంతరం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈకార్యక్రమంలో హిందూపురం ఎంపీ పార్థసారథి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బి.గిరిజమ్మ, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్ను కట్ చేశారు. అనంతరం బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతి దూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ, శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ బి.కె.పార్థసారథి మాట్లాడుతూ క్రీస్తు సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు, దాదాపు 2000 సంవత్సరాల కిందట డిసెంబర్ 24 న అర్ధరాత్రి 12 తర్వాత జీసస్ జన్మించాడు అంటే డిసెంబర్ 25న జన్మించడంతో ఆరోజున క్రిస్మస్ జరుపుకుంటారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అడ్వాన్స్ క్రిస్మస్, రాబోయే నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటెల స్వామి దాస్, పాస్టర్లు డేనియల్, సర్వేశ్వరరావు, శ్యామల్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో అభివృద్ధి పథంలో నడిపించాలి

- దిశా చైర్మన్, హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి

District Development Coordination & Monitoring Committee (DISHA)
Meeting Chaired by
Sri B.K. Parthasarathi garu
సమావేశంలో మాట్లాడుతున్న దిశ చైర్మన్, ఎంపి బి.కె.పార్థసారథి,చిత్రంలో మంత్రి సవితమ్మ, కలెక్టర్ టి.ఎస్.చేతన్, జడ్పి చైర్ పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తదితరులు

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయిజిల్లాను ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషితో అభివృద్ధి పథంలో నడిపించాలని దిశా చైర్మన్, హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి పేర్కొన్నారు శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మొదటిసారి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం బి కె.పార్థసారథి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య, కమిటీ సభ్యులు చక్రవర్ధన్ రెడ్డి, శివశంకర్, మీనాక్షి, రొద్దం నరసింహులు, సువర్ణ, భారతి రామాంజి నరసింహమూర్తి రామాంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తొలుత వ్యవసాయం, ఉద్యాన, ఉపాధి హామీ పథకం, భూగర్భ జల వనరులు, డి ఆర్ డిఏ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, నేషనల్ హైవే, స్కిల్ డెవలప్మెంట్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖలపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా దిశ కమిటీ చైర్మన్ బి . కె.పార్థసారథి మాట్లాడుతూ కరువు ప్రాంతంలో పేదరికం నుంచి ప్రజలు విముక్తి పొందే విధంగా అధికారులు అంకితభావం చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు, అర్హులకు పెన్షన్ల పంపిణీ, జిల్లాలో యువతకు ఉపాధి చూపడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం స్వయం ఉపాధి కల్పించడమే ప్రాధాన్యతగావనిచేయాలనిసూచించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వాలు అనేక సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖ అధికారులు పథకాల అమలుకు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అజెండా మేరకు చర్చాంశంలో భాగంగా వ్యవసాయానికి సంబంధించి కరువు మండలాలను పెంచాలని ఎంపీ మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. ఏ ప్రాతిపదికన కరువు మండలాలుగా గుర్తిస్తారో తెలపాలన్నారు. దీనిపై వ్యవసాయ శాఖ అధికారి సమాధానం ఇస్తూ వర్షపాతం, పంట సాగు విస్తీర్ణం, తేమసూచిక ను బట్టి మరియు హైడ్రాలజీ ఇండెక్స్ ద్వారా కరువు మండలాలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. భూగర్భ జల వరుల శాఖకు సంబంధించి జిల్లాలో అత్యధిక భూగర్భ జలాలు వినియోగించుకునే ఆయా మండల గ్రామాల వివరాలు తెలపాలన్నారు. ఉద్యాన శాఖకు సంబంధించి ఉద్యాన పంటకు సంబంధించి జిల్లాలో టమోటా పంట అధికంగా విస్తరణలో వస్తున్నందున హిందూపురం పార్లమెంట్ పరిధిలో టమాట ప్రాసెసింగ్ యూనిట్ నెల కోల్పడానికి కర్ణాటక లోని కోలార్ ప్రాంతంలో ఉద్యాన మరియు పరిశ్రమల శాఖ అధికారులు సంయుక్తంగా సందర్శించి సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదికను సమర్పించాలన్నారు. 2014 2019 వరకు జిల్లాలో జరిగిన ఉపాధి హామీ పనుల వివరాలు అలాగే పెండింగ్ బిల్లుల వివరాల గురించి డ్వామా అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సమానంగా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దిశ కమిటీ చైర్మన్ ఆదేశించారు. జిల్లాలో గోకులం షెడ్ల నిర్మాణం కొరకు వచ్చిన దరఖాస్తులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలని పిడిని ఆదేశించారు. 2014 నుంచి 2019 వరకు గోకులం షెడ్లు మంజూరు కాబడిన వాటిని గత ప్రభుత్వం రద్దు చేసిందని అయితే ప్రస్తుతం 2024 సంవత్సరంలో వాటిని తిరిగి పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత మండల అధికారుల అర్హుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు, సర్పంచ్ నిధులు ద్వారా గ్రామాల అభివృద్ధి చేయాలని తెలిపారు, జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆర్ ఓ ప్లాంట్ ఎన్ని అవసరమో నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రస్తుతం 151 ఆర్వో ప్లాంట్ లు పనిచేస్తున్నాయని, 78 మరమత్తులు చేయాలని అధికారులు విన్నవించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ డిపిఒ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి నివేదికల సిద్ధం చేయాలని, పాఠశాలలో, కళాశాలలో ఆర్ఓ ప్లాంట్లు నిర్మించడానికి ఎంపీ నిధుల నుండి మంజూరు చేస్తానని సోమందేపల్లి మండలంలోని చల్లపల్లి తదితర ప్రాంతాల్లో కూడా అర్హులకు అందవలసిన పెన్షన్లను అనవసరంగా తొలగించడం జరిగిందని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి తిరిగి వారికి పెన్షన్లు మంజూరు చేయాలని, జిల్లాలో రెండు ప్రదేశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాల కొరకు కార్యాలయాలు పరిశీలించాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారికి ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో హంద్రీనీవా కాలవను వెడల్పు చేయడానికి నిధులు 750 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారు. హిందూపురం ప్రాంతంలో అర్హత కలిగిన చేనేత కార్మికుల కు, డప్పు, చర్మ కళాకారులకు కూడా పెన్షన్లను మంజూరు చేయాలని దిశ కమిటీ చైర్మన్ ఆదేశించారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ డి ఆర్ డి ఎ ద్వారా అర్హులకు పెన్షన్లను మంజూరు చేయాలని అనర్హులను తొలగించే ముందు వాటి కారణాలు ప్రజలకు తెలియజేసే విధంగా సమావేశం ఏర్పాటు చేసి పెన్షన్లను తొలగించాలన్నారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేకూర్చే బాధ్యతను వివిధ పథకాల ద్వారా అధికారులు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సుస్థిర ఆస్తులు సమకూర్చడమే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులను ఖర్చు చేయాలని పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా అధికారులు ప్రజలకు సేవలు అందించాలన్నారు. సదరం సర్టిఫికెట్ల ఉన్న లోపాలను గుర్తించి (స్లాట్) తదితర అంశాలు జిల్లాలోనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ ను సూచించారు. ప్రస్తుతం ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై రాబోయే సమావేశానికి పూర్తి సమాచారంతో సమగ్రనివేదికలుసమర్పించాలన్నారుదిశ చైర్మన్ ఎంపీ బి.కె. పార్థసారథి మాట్లాడుతూ ఏ పనులైనా స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ, మంత్రులు తదితర ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఆయా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చిలమత్తూరు మండలం గొడిగే పల్లి గ్రామంలో శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన భూమిని అదే పేరు కలిగి ఉన్న మరొక వ్యక్తికి అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని, ఈ విషయంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పట్టాను రద్దుచేసి తిరిగి అర్హులకు పట్టా మంజూరు చేసే న్యాయం చేయాలని తెలిపారు. జిల్లాలో ఎన్ హెచ్ 44 లో బెంగళూరు హైవే రహదారుల్లో అధికంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయారని అందువల్ల అవసరమైన మేరకు బైపాస్ బ్రిడ్జిలు లేదా అండర్ వే బ్రిడ్జిలు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అధికారులకు ఆదేశించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పనులు పారదర్శకంగా నిర్వహించాలని ప్రతి పథకానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. గౌరవ

మిగతా 4 లో...

మరలా సీఎం జగనన్నే

- దీపిక ఆధ్వర్యంలో భారీగా వేడుకలు
- 1200 చీరలు పంపిణీ
- 600 మందికి ఉచితంగా గుండె పరీక్షలు

కేక్ కట్ చేస్తున్న ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి

హిందూపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి కార్యాలయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. భారీ వేదికను ఏర్పాటు చేసి 52కేజీలకేకును జగన్ జన్మదిన సందర్భంగా దీపికతోపాటు వేణు రెడ్డి తదితరులు కట్ చేశారు. జైజగనన్న.. దీపిక నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. తదుపరి 1200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్నసంతర్పణ చేశారు. కాగా అనంతపురం కిమ్స్ సవేరా ఆస్పత్రి సంయుక్త సహకారంతో ఉచితంగా గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. బిపి, ఇ సి జి పరీక్షలు చేసిన తర్వాత వ్యాధి తీవ్రత ఉన్న వారిని గుర్తించి కార్డియాక్ ఎకో పరీక్షలు కూడా డాక్టర్లు నిర్వహించారు. రక్తహీనత ఉన్నవారికి, గుండె జబ్బులు టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. 600 మందికి పైగా పేదలు ఈ వైద్య సేవలు వినియోగించు కున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా హిందూపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు సంక్రాంతి కానుకగా సంప్రదాయ దుస్తులను దీపిక అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ జగనన్న సీఎం గా ఉన్నప్పుడు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం లబ్ధి చేకూరిందని అన్నారు. మరల జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని అప్పుడే ప్రతి ఇంటికి మరల ప్రభుత్వ మంచి పథకాలు లభిస్తాయి అన్నారు. జగన్ జన్మదిన వేడుకలు ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జేబివుల్లా, రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఎన్.ఎ. శివకుమార్, పార్టీ కన్వీనర్లు మన్సూర్ ఖాన్, రాము, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీరామ రెడ్డి, చిలమత్తూరు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

చీరల పంపిణీ , వైద్య శిబిరం దృశ్యం

ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి..!


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రత్నమ్మ, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ మనోజ్, రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రేమకుమారి, చిన్నారి అత్తర్వ, ఫైల్ ఫోటో,

మడకశిర టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త,

మడకశిర మండల పరిధిలోని బుళ్ళ సముద్రం గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని టెంపో ట్రావెల్ వాహనం ఢీకొని నలుగురు మృతులు అనంత వాయువుల్లోకి కలిశారు , శనివారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుళ్ళసముద్రం జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరు మడకశిర ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందారు.మరో పది మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించగావారికి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్ణాటక ప్రాంతం తూమ కూరు , మరికొందరిని బెంగళూరు తరలించారు. అమరాపురం మండలం, గుడిబండ మండలం, 13 మంది రెండు మండలాలకి చెందినవారు. అనంతరం కర్ణాటక ప్రాంతానికి చెందిన డ్రైవర్ మనోజ్ కుమార్ కూడా మృతిచెందారు. తిరుమల దేవస్థానంలో దర్శనానికి వెళ్లి స్వగ్రామమైన అమరాపురం ,గుడిబండ మండలాలకు తిరుగు ప్రయాణంలో క్షతగాత్రులు వస్తుండగా టెంపో ట్రావెల్ వాహనం ఆగి ఉన్న లారీని ఢీకొని ప్రమాదం కు చోటుచేసుకుంది.ప్రమాద సమయంలో వ్యాన్లో 14మంది యాత్రికులు ఉన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతులు గుడిబండ, అమరాపురం మండలాల వాసులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు , ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమలను తిప్పేస్వామి , ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు . క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు ఫోన్లో ఆరా తీశారు, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు వారు ఆదేశించారు . టిడిపి ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ,శనివారం తెల్లవారుజామున బుళ్ళసముద్రం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరా రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు...! మడకశిర మండలం భుల్లసముద్రం గ్రామంలో జాతీయరహదారిపై నేటి తెల్లవారు జామున ఘోర రోడ్డుప్రమాదం లో నలుగురు మృతి చెందడం చాలా బాధకరం అని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి అన్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారికి, క్షతగాత్రులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు నా సానుభూతి తెలియజేస్తూ, వారు త్వరగానే కోల్కోవాలని ఆయన భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ:ఘోర రోడ్డు ప్రమాద విషయం తెలిసిన వెంటనే శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సంఘటన స్థలాన్ని సందర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను పోలీసు అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి , హాస్పిటల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సంఘటన ఎంతో బాధాకరమన్నారు. జిల్లా ఎస్పీ రత్న, వెంట పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు


లారీని ఢీకొని నుజ్జు నుజ్జు అయిన టెంపో ట్రావెల్ వాహనం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శిస్తున్న జిల్లా ఎస్పి రత్న

త్వరలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం.. పరిటాల సునీత

- పేరూరు ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం - ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు
- 1కోటి 21 లక్షలతో గేట్ల మరమ్మత్తు పనులు ప్రారంభించిన సునీత - ఆయకట్టుకు నీరు విడుదలచేసే రోజులు చూస్తారు


నూతనంగా ఎన్నికైన ప్రాజెక్టు కమిటీ సభ్యులతో పరిటాల సునీత,మరమ్మత్తులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మరికొన్నిరోజుల్లో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమవుతా యని రాప్తాడుఎమ్మెల్యే పరిటాలసునీత తెలిపారు. పేరూరు ప్రాజెక్టు కమిటీకి శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. పేరూరు, మద్దెల చెరువు, గాండ్లపర్తి తగరకుంట, పాలచర్లకు చెందిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి పేరూరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకున్నారు. ఈ పదవులకు ఎలాంటి పోటీ లేకపోవడంతో ఏకగ్రీవమయ్యాయి. పేరూరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్గా పేరూరు గ్రామానికి చెందిన కురుబ కోటే లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్గా బోగినేపల్లిగ్రామానికి చెందిన పెనకలపాటి లక్ష్మన్నలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేశారు. పేరూరు ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తుల కోసం కోటి 21 లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయగా, ఈ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ప్రాజెక్టు కమిటీచైర్మన్,వైస్ చైర్మన్లను అభినందించారు. గతంలో పేరూరు ప్రాజెక్టుకు నీరు వచ్చినా, కేవలం అలంకార ప్రాయంగా మార్చారన్నారు. కనీసం గేట్ల మరమ్మత్తులకు కూడా నిధులు ఇవ్వకపోవడం వలన నీరు వచ్చినా ఉపయోగం లేకుండా చేశారన్నారు. ఈ సారి కచ్చితంగా పేరూరు ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని, హంద్రీనీవా నీటితో ప్రాజెక్టును నింపుతామన్నారు. అయితే ఇప్పటికే సేకరించిన భూములకు పరిహారం ప్రస్తుత ధరల ప్రకారం ఇవ్వాల్సి ఉందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా సానుకూలత వ్యక్తం చేసినట్టు చెప్పారు. రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభిస్తామని ఆమె స్పష్టం చేశారు. పేరూరు ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు నీరు ఇచ్చే రోజులు త్వరలోనే వస్తాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

బిటిపికి కృష్ణ జలాల తరలింపుకు చంద్రబాబు నాయకత్వం కట్టుబడి ఉంది

- రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసుల వెల్లడి - టిడిపి కార్యక్రమాన్ని అభినందించిన ఎమ్మెల్యే

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్.జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిటిపి ప్రాజెక్టుకు తట్టెడు మట్టి కూడా ఎత్తి పెట్టలేదు. బిటిపి ప్రాజెక్టుకు కృష్ణ జలాలు తరలింపు తమ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వల్లనే అవుతుంది. ఇదోగొప్ప అదృష్టంగా భావించి, ఆయకట్టు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేయాలని కమిటీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. గుమ్మఘట్టలోని వెలుగు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన బిటిపి ప్రాజెక్టు కమిటీ కార్యవర్గాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. అత్యంత వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయటానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ ప్రాంతంలోని వెనుకబాటు, దుర్భిక్షం, వలసల పరిస్థితికి తోడు కర్ణాటక పరిధిలోని ఎగువ పరివాహక ప్రాంతంలో

మిగతా 4 లో...


నూతన కమిటీని అభినందిస్తునన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

వార్డులో పర్యటించిన అధికారులు.

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు.

పట్టణంలోని 18వ వార్డులో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్ సర్మస్ వలీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నూర్ అలీ ఖాన్, ఇంచార్జ్ రామన్న లు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో డ్రైనేజీ, శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు వారిదృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వారుమాట్లాడుతూ వార్డులోని ప్రజలుతెలిపిన ప్రధానసమస్యలను ఎమ్మెల్యే సురేంద్రబాబుదృష్టికి తీసుకెళ్లామన్నారు త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఏ రామాంజినేయులు, డీలర్ నాగప్ప, మరియు వార్డ్ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

రాయదుర్గం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

భారీ కేక్‌ను కట్‌చేస్తున్న మెట్టు, వైకాపా నాయకులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వైయస్ ఆర్‌సీపీ నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, యువ నాయకుడు మెటున్ట విశ్వనాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మాజీ ఛైర్మెన్ గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కౌన్సిలర్లు తదితరులు భారీ కేక్‌ను కట్‌చేసి జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను ప్రజలకు ఏవిధంగా అందాయో వివరించారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రాజకీయాల్లో వైయస్ జగన్ ప్రస్తావన ఒక చరిత్ర ఇచ్చిన మాటకు కట్టుబడి ఎందరికో ఆదర్శప్రాయుడు అయ్యారని కొనియాడారు. రాజకీయాలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ నిలువెత్తు నిదర్శనమన్నారు. జగన్ లేని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోండి.

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

రెవెన్యూ సదస్సుల్లో మాట్లాడుతున్న అధికారులు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చదం గ్రామంలో రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు గ్రామంలోని రైతులు సమర్పించిన అర్జీలను స్వీకరించారు. జాయింట్ పట్టాదారులను సబ్ డివిజన్ కొరకు 07, రాస్తా కొరకు 01, హద్దులు చూపించుటకు 01 మొత్తం 09అర్జీలు రైతుల వద్ద నుండి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొడుకు పై తండ్రి ఫిర్యాదు.

డి.హీరేహాళ్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

కుటుంబ సభ్యులకు తిమ్మారెడ్డిని అప్పగించిన దృశ్యం.

డి.హీరేహాళ్ మండల పరిధిలోని పాతహడగలి గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి(25) అనే వ్యక్తి పై తండ్రి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు పాత హడగలి గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి ఇంట్లో గొడవపడి మూడు సంవత్సరాల కిందట ఇంటి నుండి వెళ్లిపోయాడని, తిరిగి రాలేదని అతని తండ్రి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో బెంగళూరు శివారులో పనిచేసుకుంటూ ఉండగా ఆ వ్యక్తిని పట్టుకొని వచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై చెప్పారు.

ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కంబదూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

కంబదూరు మండల కేంద్రంలో ఏపి మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కేక కట్ చేసి సంబరాలు చేసుకుంటూ జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. ప్రధానంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కంబదూరు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

హిందూపురం టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

బెంగళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు అరుణాచలరెడ్డి శనివారం అన్నదానికి విరాళంఅందించారు అనంతరం ఆయన ఆలయంలోజరిగిన పూజల్లో పాల్గొని అయ్యప్ప భక్తులకు బిక్ష వడ్డించారు ఈ సందర్బంగా అన్నదాన కమిటీ సభ్యులు దాత కు కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప భక్తులకు బిక్ష వడ్డిస్తున్న దృశ్యం

అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు

హిందూపురం టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

బిక్ష చేస్తున్న అయ్యప్ప భక్తులు

వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం హిందూపురం మండలం కిరికెరలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మాలధారణ భక్తులకు వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక,వేణురెడ్డిల సౌజన్యంతో బిక్ష ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని మెయిన్ రోడ్డులో వెలసిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం ప్రాకార ఉత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు మొదట స్వామి వారిని ప్రత్యేక పుష్పాలు, పట్టు వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వివేకానంద (ని.,లీ) హై స్కూల్ నందు గణిత దినోత్సవ వేడుకలు

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన గణిత కృత్యాలు

పట్టణంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గణిత దినోత్సవ వేడుకలు ఒకరోజు ముందుగానే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి కే. సునీత సంగప మరియు అకడమిక్ డైరెక్టర్ కె నరసింహ చారి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి .తిప్పే స్వామి ప్రధానోపాధ్యాయులు మరియు గణిత ఉపాధ్యాయుడు వన్నూరు స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన గణిత కృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి అకడమిక్ డైరెక్టర్ కే నరసింహ చారి విద్యార్థులకుఈ గణిత శాస్త్ర ప్రాముఖ్యతను అలాగే రామానుజన్ జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులకు గణతం పట్ల భయాన్ని పోగొట్టి ఆ గణితం పైన ఆసక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది.

ఘనంగా ఏపీసి పిఎస్ ఈ ఏ ఆవిర్భావ వారోత్సవాలు

సిపిఎస్ వద్దంటూ నిరసన చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త

సిపిఎస్ ఉద్యోగుల గ్రాట్యుటీ మరియు కుటుంబ పెన్షన్ సాధించిపెట్టిన ఏపీ సిపిఎస్‌ఈఏ ఋణం తీర్చుకుంటూ సిపిఎస్ ఉద్యోగుల సమస్య పరిష్కారానికి సంవత్సరం కాలంలో పరిష్కారం చూపిస్తామన్న నేటి ప్రభుత్వ పెద్దలకు కర్తవ్యం గుర్తు చేస్తూ, 16 తేదీ నుండి 21 తేదీ వరకు సిపిసి పిఎస్‌ఈఏ వారోత్సవాలు జరపాలని రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఓపిఎస్ పట్ల మన నిబద్ధతను ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వానికి తెలపటానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రహ్మసముద్రం నందు ఉపాధ్యాయులు నూతన పెన్షన్ విధానాన్ని సిపిఎస్ రద్దుచేసి పాత ఓ పి ఎస్ అమలు చేయాలని కోరారు. సంఘ బాధ్యులు రవికుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ప్రతి సిపీఎస్ ఉద్యోగి అలసత్వం లేకుండా పోరాడి ఓ పీ ఎస్ ను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిప్పేస్వామి, చైతన్య, గోపాల్ నాయక్, తిమ్మప్ప, వెంకటనారాయణ, సుమంగళి, హాసీనా భాను , అనిత, అర్చన తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పిలో అరుదైన సంఘటన ఓకే ఈతలో నాలుగు గొర్రె పిల్లలు

కుందుర్పి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఒకే ఈతలో నాలుగు గొర్రె పిల్లలను చూపుతున్న కాపర్లు

మండలంలో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. కుందుర్పి బంతల సజ్జల కేశన్న సన్/ఆఫ్ బంతల ఈరన్న గొర్రెల మందలో ఒక గొర్రెకు ఒకే ఈతలో నాలుగు గొర్రె పిల్లలకు జన్మనిచ్చింది. ఇందుకు సంబంధించిన విషయం తెలుసుకున్న కుందుర్పి పశు వైద్య అధికారి ప్రసాద్ గొర్రెల మందను సందర్శించి విలేకరులతో మాట్లాడుతూ.. ఈ రోజు రైతుల కేశప్ప తండ్రి బంతల ఈరన్నకు సంబంధించిన గొర్రెల మందలో రెండు సంవత్సరాల వయస్సు కలిగిన ఒక గొర్రెకు ఒకే ఈతలో నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది ఇలాంటివి చాలా అదురుగా జరుగుతుంటాయని సాధారణంగా ఒక గొర్రెకు ఒక పిల్ల మాత్రమే ఇస్తుందని తెలియజేశారు. ఈ సంఘటనను చూడటానికి గ్రామంలోని ప్రజలు తండోపతండాలుగా వచ్చారు.

సీసీ రోడ్డు పేరుతో ఇసుక దందా

డి.హీరేహాళ్, డిసెంబర్ 21 ప్రబాతవార్త:



సిసిరోడ్డుకు సిద్ధం చేసిన ప్రాంతం.



నిలవుంచిన ఇసుక

తెలుగు తమ్ముళ్లు సీసీ రోడన్ల పేరుతో ఇసుక అక్రమ దందాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డి.హీరేహాళ్ మండల పరిధిలోని హెచ్.సిద్దాపురం గ్రామంలో సిద్దలింగేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచి కర్ణాటకకు తరలిస్తున్నట్లు సమాచారం. గత వైకాపా ప్రభుత్వంలో నాయకులుగా కొనసాగిన కొందరు గ్రామానికి చెందిన వ్యక్తులు ప్రభుత్వం మారిన వెంటనే తెలుగుదేశం పార్టీలోకి చేరి తెలుగు తమ్ముళ్లుగా కొనసాగుతూ ఇసుక అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు హెచ్.సిద్దాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఆరోపిస్తున్నారు. డి.హీరేహాళ్ మండల పరిధిలోని చిన్న హగరి, వంకలు, వాగుల్లో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలించి నిలువ ఉంచినట్లు సమాచారం అందింది. ఇక్కడ అక్రమంగా నిలువ ఉంచిన ఇసుకను కర్ణాటకలోని బళ్లారి తదితర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నట్లు తెలిసింది. మండల పరిధిలోని 16పంచాయితీల్లో సీసీ రోడ్ల నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధుల కింద రూ.280కోట్ల నిధులను విడుదల చేసింది. సిసి రోడ్ల పేరుతో తెలుగు తమ్ముళ్ల అక్రమ ఇసుక దందాలకు పాల్పడుతున్నారని కర్ణాటక కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, అందులో భాగంగానే ఇసుక అక్రమ నిలువలు చేస్తున్నారని హెచ్.సిద్దాపురం గ్రామస్థులు వాపోతున్నారు. గత నెలలో ఇదే ప్రాంతంలో నిలువ ఉంచిన అక్రమ ఇసుకను బళ్లారికి తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇసుకఅక్రమనిలువల విషయమై ఎస్సై గురుప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా తమకు అందిన సమాచారం మేరకు గ్రామాన్ని సందర్శించి ఇసుక నిల్వలను పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామంలో పలువురుని విచారించగా సిసి రోడ్ల నిర్మాణం కోసం ఇసుకను నిల్వ చేయడం జరిగిందని, ఇతర ప్రాంతాలకు తరలించడం లేదని గ్రామస్థులు తెలిపారని ఎస్సై చెప్పారు. ఇసుక నిల్వలను తరలించకుండా నిఘా ఉంచామని, అక్రమంగా ఇసుకనిల్వలను తరలిస్తే వెంటనే వాహనాలు సీజ్‌చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై చెప్పారు.

వైసిపి పార్టీ శ్రేణుల మధ్య జగన్ జన్మదిన వేడుకలు

కణేకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

వేడుకలు జరుపుకొంటున్న వైసీపీ శ్రేణులు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కణేకల్లు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధ్య స్థానిక వైయస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి నీలావతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రజా రంజిక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందచే విధంగా కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేద ప్రజలకు సేవ చేసుకుంటూ ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారెన్న, తిమ్మప్పచౌదరి, చంద్రమోహన్‌రెడ్డి, బద్రీనాథ్, ఎంపిపి ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, రాముమోహన్‌రెడ్డి, ఆలూరి చిక్కన్న, కేశవరెడ్డి, జడ్పిటిసి పద్మావతి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఉషారాణి, రచ్చుమర్రి నాగరాజు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

-మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలి -జిల్లా ఎస్పి జగదీష్

గుంతకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్

హాజరైన అధికారులు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పి జగదీష్ పేర్కొన్నారు. శనివారం ఆయన డిఎస్పి కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించి సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చోరీలకు గురైన ఆభరణాల రికవరీని పెంచాలన్నారు. యుఐ, అనుమానాస్పద మృతుల కేసుల విషయాల్లో నిర్లక్ష్యం లేకుండా పరిష్కరించాలన్నారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘన, అసాంఘిక కార్యకలాపాలపై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా డ్రోన్లను ఉపయోగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. అంతకుముందు ఆయన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాస్, ఎస్పిసిసి ఆంజనేయప్రసాద్, ఒన్‌టౌన్, టూటౌన్ సిఐలు మనోహర్, ఏపి మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో మెడికల్ క్యాంప్

లేపాక్షి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ జవహర్ నవోదయ విద్యాలయం ఆధ్వర్యంలో 13వబ్యాచ్ (1999-2006)కు చెందిన పూర్వ విద్యార్థులు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు డాక్టర్ ప్రదీప్తి, డాక్టర్ హరీష్, డాక్టర్ దేవేంద్రనాయక్, డాక్టర్ అభినయరెడ్డిలు విద్యార్థులకు వైద్యంపై అవగాహన కల్పించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులకు ప్రీమియర్ లీగ్ (ఎస్‌పిఎల్) బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, ఏఏజెన్ విఎల్ కో ఆర్డినేటర్లు పద్మజ, నవీన్, శారద, జయశ్రీ, ప్రసాద్, సుజిత, ఫణి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

-వైసిపి నాయకుడు నవీన్‌నిశ్చల్

-పెద్దనపల్లి కార్యకర్తను పరామర్శించిన నవీన్

చిలమత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న నవీన్‌నిశ్చల్

అధికారంతో టిడిపిలోని కొంత మంది నాయకులు వైసిపి కార్యకర్తల పై దాడి చేయడం హేయమైన చర్యని హిందూపురం వైసిపి నాయకులు నవీన్‌నిశ్చల్ పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం పెద్దనపల్లిలో ఓ వైసిపి కార్యకర్తపై నిర్దాక్షిణ్యంగా ఓ టిడిపి నాయకుడు దాడి చేయగా అందుకు బాధితులు వెళ్లి పోలీసుస్టేషన్‌లో దాడి చేసిన వ్యక్తిపై ఫిర్యాదు చేయగా తిరిగి టిడిపి నాయకుడే తమ పార్టీ కార్యకర్తలపై రివర్స్ కంప్లేంట్ ఇవ్వడం ఒక్కొక్కరికి ఒక్క "లా" ప్రవర్తిస్తూ కేసులు బనాయించడంపై నవీన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బాధిత కుటుంబసభ్యులను ఆయన మండల సీనియర్ వైసిపి నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పరామర్శించారు. భయపడకండి అండగా వుంటామని భరోసా ఇస్తూ అధికారం శాశ్వతం కాదని టిడిపి వారు ఇది గుర్తించాలని లేకపోతే ప్రతి చర్యలు తప్పవన్నారు. అలాగే శెట్టిపల్లి జగన్ మాట్లాడుతూ అభం శుభం ఎరుగని వైసిపి కార్యకర్తపై దాడి చేసి కూడా ఫిర్యాదు చేయడాన్ని తప్పు పడుతూ హుందా రాజకీయంతో ప్రజాసేవ చేయాలని, బెదిరింపులు, దాడులు చేసే రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని దాడులు చేసే వారు ఎవరైనా కూడా అర్థం చేసుకోవాలన్నారు. బాధితులకు అండగా వుంటామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన పోలీసుక్వార్టర్స్‌ను పరిశీలించిన ఎస్పి

గుత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పోలీస్ క్వార్టర్స్‌ను ఎస్పి పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా వున్న పోలీసు క్వార్టర్స్‌ను శనివారం సాయంత్రం జిల్లా ఎస్పి జగదీష్ పరిశీలించారు. దశాబ్దాల కిందట నిర్మించిన ఈ నిర్మాణాలు శిథిలమై నివాస యోగ్యంగా లేకుండా పోవడంతో ఆయన వాటిని పరిశీలించారు. సిబ్బంది సౌకర్యార్థం త్వరలో నూతన క్వార్టర్స్‌ను నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు నివాస స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయన్న వ్యవహారంలో కబ్జాదారులకు నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని ఆయన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిబంధనల అమలు గురించి, మాదకద్రవ్యాల నివారణ పట్ల చేపట్టే అవగాహన కార్యక్రమాల గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

లేపాక్షి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌పాలనలో అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చి అన్ని వర్గాలకు న్యాయం చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపిపి లీలావతి, అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, వసుంధర, ప్రభాకర్, ఎంపిటిసిలు జైకిసాన్, జెకె ప్రభాకర్, నాగరాజు, చలపతి, లేపాక్షి నారాయణస్వామి, మాజీ ఎంపిటిసి శంకరప్ప, మహమ్మద్, మాజీ సర్పంచు వైఎన్ తిప్పన్న, ఆనంద్, శ్రీరామిరెడ్డి, గోపాలప్ప, జయరామిరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

-లక్ష్మినరసింహస్వామిను దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు

ఉరవకొండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

శ్రీవారి పల్లకీ ఉత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మార్గశిర షష్టి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి చ్గా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్రం గుండా గలగలపారే నీటి జలపాతాలను తిలకించి సంతోషంగా గడిపారు. కాగా ఉదయం శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ బలరామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు

హిందూపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బాలయేసు కళాశాల నందు శనివారం జరిగిన వేడుకల్లో కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులకు, విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలి

- అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంలో అనంతపురంఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని అనంతపురం ఎంపి లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ఫస్ట్ రోడ్, శివాలయంలోని ధ్యాన మందిరంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. భారతదేశ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని, ధ్యానం ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలన్నారు. ధ్యాన విశిష్టతను ప్రతి ఒక్కరికి తెలియ జేయాలని, చిన్నతనం నుంచే పిల్లలకు కూడా అలవాటు చేయాలని, మనసు ను, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిరోజు 1 గంట్టైనా ధ్యానం కోసం కేటాయించాలని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనశ్శాంతి కనిపించడం లేదని, ధ్యానం వలన అనేక ప్రయోజనాలతోపాటు ఆరోగ్యం బాగుంటుందని, సర్వరోగ నివారణగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సమస్త డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. ధ్యానం చేయడం వల్ల అంతర్గత అవయవాలు ఆరోగ్యంగా ఉండి, మనిషజ ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, వివేకానంద యోగ కేంద్రాల గౌరవ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, బ్రహ్మవిశ్వకుమారి సమస్త ప్రతినిధులు శారద, వివేకానంద యోగా కేంద్రం ఆర్ట్స్ కళాశాల సెంటర్ ఆంజినేయులు, హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ, పతంజలి యోగ సమితి, సత్యసాయి ధ్యాన మండలి, శ్రీరామకృష్ణ సేవా సమితి, ప్రజాపిత బ్రహ్మకుమారీస్, ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, ఆర్ట్ ఆఫ్ లింగ్ ఈషా ఫౌండేషన్, ధ్యాన సంస్థ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ ప్రాణాయామ, ధ్యానం చేయించారు. దివాకర్, ఆంజి నేయులు, పుల్లయ్య, తారక్, శ్రీనివాసులు, శెట్టి, చెన్నకేశవులు, రవి, శ్రీధర మూర్తి, ఇషా రవి మొదలగు అనేకమంది కార్యక్రమంలో పాల్గొని యోగ విశిష్టతను, నేటి సమాజ అవసరమని అనేక విషయాలను తెలియజేశారు.

అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంలో మాట్లాడుతున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ

జన హృదయ నేత సంక్షేమ ప్రదాత

- ఘనంగా వైఎస్.జగన్ జన్మదిన వేడుకలు - ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం

- అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయని విధంగా కుల, మత పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి నేత ఆలూరు సాంబశి వారెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద ఉన్న దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర ంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా డా.వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ చేసిన అభివృద్ధికి నిదర్శనంగా ప్రతి గ్రామంలో ఆయన జన్మది నాన్ని జరుపుకుంటున్నారని, జగన్ పాలనలో పేదలకు నేరుగా ఎవరి ప్రమే యం లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు నా యుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపో యారని, కూటమి ప్రభుత్వం హామీలను ఇచ్చి వాటిని నెర వేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. టిడిపికి ఓట్లు వేసిన వారు చంద్రబాబునాయుడు ఎక్కువ హామీలు ఇవ్వడంతో ఓట్లు వేశామని, పింఛన్ల పెంపు తప్పా ఆరు నెలతలు అవుతున్నా సూపర్‌సిక్స్‌లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కూట మి ప్రభుత్వం వచ్చాక పింఛన్లను తొలగిస్తూ ప్రజల కడుపు కొడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తూ ఆ డబ్బుతు అమరావతిని నిర్మిస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. జగన్ చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ప్రజలు గెలుపించు కోవడానికి సిద్ధంగా ఉన్నారని, జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభి మానులు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆలూరు సాంబశివారెడ్డికి కేక్ తిని పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా అన్నదానం చేస్తున్న దృశ్యం

ఘనంగా వైఎస్.జగన్ జన్మదిన వేడుకలు

- పెద్ద ఎత్తున తరలి వచ్చిన వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆపార్టీ నేతలు శనివారం మండల కేంద్రంలోని వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొమ్మనశ్రీరా మిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నా రాయణ, వెస్ట్ నర్సా పురం సర్పం చు వెంకట రాముడు, శింగనమల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ, బురురెడ్డి, లక్ష్మినారాయణ, ఎల్. నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి, నాగవర్ధన్‌జెడ్డి, భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి, శివపు రం తిరుపతయ్య, వెంకట రమణ, మల్లికార్జునరెడ్డి, నవీన్‌కుమార్, ముని, అలీ బాషా, అబ్దుల్లా, శివయ్య, బెస్త ప్రసాద్, సాయి, రాంభూపాల్‌రెడ్డి, భాస్కర్, సుధా కర్‌రెడ్డి, రమణారెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

: కేక్ కట్ చేస్తున్న వైసీపీ నేతలు

మాంటిస్సోరిలో ఇన్ఫినిటీ అండ్ బియాండ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

.స్థానిక సంగమేశ్వరనగర్, గుత్తిరోడ్‌లో మాంటిస్సోరి పాఠశాల లో జాతీ య గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా ఇన్ఫినిటీ అండ్ బియాండ్ అనే గణిత ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో ముఖ్యంగా త్రికోణమితి, పైథాగర్ సిద్ధాంతాల అనువర్తనాలను వివరిస్తూ 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకర్షణీయంగా నిలిచాయి. యోగాసనాలలోని ప్రాక్టికల్ నమూనాలు, గోల్డెన్ రేషియో వంటి సంక్లిష్ట గణిత ఆకృతులు విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. అంతేకాకుండా ప్రపంచ ప్రసిద్ధి చెందిన వివిధ నిర్మా ణాలలో జ్యామితీయ ఆకృతులు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, కోడింగ్‌లతో గణితశాస్త్ర భూమిక, నిత్య జీవితంలో అంక గణితం, క్షేత్రగణితం అను వర్తనాలు వంటి తమ నమూనాలు, ప్రాజెక్టుల ద్వారా ప్రదర్శించి సందర్శకుల ప్రశంసలు పొందారు. భారతీయ గణిత శాస్త్ర చరి త్రను వివరిం చారు. ప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాలల కరస్పాండెంట్ సి.సూర్య నారాయణ రెడ్డి విద్యార్థులకు గణితం పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాలల కార్యదర ఇశ కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మ్యాథ్స్‌డే నిర్వహిస్తున్న దృశ్యం

పలువురు ఎమ్మెల్యేలను కలిసిన యలమంచిలి బాబురాజేంద్ర ప్రసాద్

ఎమ్మెల్యే పల్లె సంధూర దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే ఎంఎస్.రాజును సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా శనివారం జాతీయ పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు యలమంచిలి బాబురాజేంద్ర ప్రసాద్ మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎస్.రాజును శాలువాతో సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సింధూర, కృష్ణకిషోర్‌రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి పూల బొకేలను అందించారు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్‌ఛాంబర్‌ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ ఛాంబర్ సెక్రెటరీ దేగల కృష్ణమూర్తి, భూషణ్‌నాయుడు, జిల్లా సర్పం చుల సంఘం అధ్యక్షులు ఇస్మాయిల్, ఛాంబర్ సభ్యులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన అనంత నగరం

సిపిఎం జెండాలు, తోరణాలతో నిండిన దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

సిపిఎం 14వ మహాసభలు అనంతపురం నగరంలో జరుగుతున్న సందర్భంగా నగరంలో ప్రధాన సర్కిళ్లలో ఆ పార్టీ జెండాలు తోరణాలతో పార్టీ కార్యకర్తలు ఎరుపుమయం చేశారు. గత 11 సంవత్సరాల తర్వాత జిల్లా మహాసభలు నగరంలో జరుగుతున్న సందర్భంగా మహాసభలు జయప్రదం కోసం నగరంలోని పలు కార్మికులు, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, అభ్యుదయ వాదులు, కవులు, రచయితలు, మేధావులు వేలాది మంది ఈ నెల 23న జరగోబయే బహిరంగ సభకు హాజరవుతారని, మహాసభ జయ ప్రదం కోసం రేపటి రోజు నగరంలో స్కూటర్ ర్యాలీ ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమాలలో నగర ప్రజలందరూ పాల్గొని సిపిఎం మహా సభలను జయప్రదం చేయాలని, ఆ పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి ప్రకటన ద్వారా కోరారు.

వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఓబిరె డ్డిని నియమిస్తూ రాష్ట్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని నవోదయ కాలనీకి చెందిన ఓబిరె డ్డి వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావం నుంచి క్రియా శీలకంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. గతంలో అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా సేవలను అందించారు. పార్టీ బలోపేతం దిశా నూతనంగా అనుబంధ సంఘాలలో కీలకమైన ట్రేడ్ యూ నియన్ జిల్లా అధ్యక్షులుగా ఓబిరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని మరోమారు పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే దిశా కృషి చేస్తానని పేర్కొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గణిత దినోత్సవ వేడుకలను ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. సుబ్బారెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న ఈ రోడ్‌లో జన్మించారు. 12 ఏళ్ల వయస్సులో గణితంలో అసాధారణ తెలివితేటలు ప్రదర్శించేవాడని వారు చిన్నారులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలను తిలకించారు. అందులో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం ఏఓ గోపాల్ డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, కోఆర్డినేటర్ ఇర్షాద్ ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రైమరీ ఇన్‌చార్జ్ భారతి విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం ఉన్నారు.

విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలను పరిశీలిస్తున్న ఏజిఎం

ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

తనకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో దివంగత నేత రాజ శేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు కేకులు కట్ చేసి మాజీ దివంగత నేత వైయస్ రాజశే ఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తండ్రికి మించిన తనయుడుగా ఐదు సంవత్సరాలు పరిపాలన చేసి మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు జగన్మో హన్ రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు, రాబోయే ఎన్నికలలో మనమందరము సైనికులుగా పనిచేసి మరల జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేస్తున్న దృశ్యం.

జన హృదయనేత..సంక్షేమ ప్రదాత వైయస్ జగన్మోహన్‌రెడ్డి

జగన్ జన్మదిన సందర్భంగ అన్నదాన కార్యక్రమం

బుక్కరాయసముద్రం డిశంబర్ 21 ప్రబాతవార్త

దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయని విధంగా కుల,మత పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు.శనివారం బుక్కరాయ సముద్రం గ్రామ సమీపంలో ఉన్న ముసలమ్మకట్టవద్ద ఉన్న దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహంవద్ద వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్‌కట్‌చేశారు.అనంతరం అనంతపురం సర్వజన ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లడుతూ రాష్ట్రంలో జగనన్న చేసిన అభివృద్ధికి నిదర్శనంగా ప్రతి గ్రామంలో ఆయన జన్మదినాన్ని ప్రజలు జరుపుకుంటున్నారు.జగనన్న తన పాలనలో పేదలకు నేరుగా ఎవరి ప్రమే యం లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు.

చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ ప్రజలను మోసం చేస్తున్నారు.టీడీపీ కి ఓట్లు వేసిన వాళ్ళు చంద్రబాబునాయుడు మరికొంత ఎక్కవ హీమీలను ఇవ్వ డంతో ఓటు వేశామని ఫింఛన్ల తప్ప 6 నెలలు అవుతున్న సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్క రికి పింఛన్లు అందజేయాల న్నారు. ఈ ప్రభుత్వం అదికార ంలోకి వచ్చాక ఉన్న పింఛన్లన్ని తొలగిస్తూ పేదప్రజల కడుపు కొడుతున్నారు .సంపద సృష్టిస్తానంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబునాయుడు ఈ రోజు రాష్ట్రన్ని అప్పులపాలు చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ప్రవేట్ సంస్థలకు ధారదత్తం చేస్తూ ఆ డబ్బుతో అమరావతిని నిర్మిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్ని కల్లో ప్రజలు గెలిపించుకోవ డానికి సిద్దంగా ఉన్నారు.ఈ కార్యక్రమం లో వైసీపీ శింగనమల నియోజకవర్గం నాయకులు రామంజినే యులు, జడ్పిటీసీ భాస్కర్, సర్పంచు పార్వతి, మిద్దెకుళ్ళాయప్ప, మండల కన్వీనరు నరేష్, పూలనారాయణస్వామి, నందినేనిమల్లి, చికెన్ నారాయణస్వామి, పురుషోత్తం, ఎద్దకొండయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గం కన్వీనర్ వరికూటి కాటమయ్య,వైసీపీ రాష్ట్ర బీసీసెల్ ప్రదానకార్యదర్శి చంద్రమోహన్, వజ్రం గంగరాజు, బయపరెడ్డి, రంగా,లక్ష్మినారాయణ, జంత ఎలూరు రామ్మోహన్‌రెడ్డి ,చెరుకూరిఆది ,పూలరంగా,నిమ్మల భాస్కర్,నాగ లింగా,తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో జగన్ జన్మదిన వేడుకలు

- వృద్దులకు బెడ్ షీట్లు, పండ్లు పంపిణీ చేసిన అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైసీపీ జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు బిసి.రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగం గానే కమలానగర్‌లోని వృద్ధాశ్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కేక్‌కట్ చేసి వృద్దులకు తినిపించారు. అదే విధంగా మారుతినగర్ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్య క్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, సంతోషం కోసం వైఎస్.జగన్ నిరంతరం పని చేశారన్నారు. గత పాలనకు ప్రస్తుత పాలనకు ప్రజలు గమనిస్తున్నారన్నారు. బిసి రమేష్‌గౌడ్ మాట్లాడు తూ. .పండుగ వాతావరణంలో వృద్దుల మధ్య వైఎస్.జగన్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉం దన్నారు. పేదల కోసం పని చేసే ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు చేసుకునే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపుని చ్చారు. కార్య క్రమంలో వైసీపీ సీనియ ర్‌నేత అనంత చంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, రాష్ట్ర సంయుక్త కార్య దర్శి సాకే చంద్రశేఖర్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొ న్నారు.

వృద్దులకు బెడ్ షీట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న అనంత

బి.కె సముద్రంలో శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవం

బుక్కరాయసముద్రం డిశంబర్ 21 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెలసిన శ్రీ హరిహర అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అత్యంత ఘనంగా శనివారం నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకం, పుష్పాభిషే కం నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని రంగు రంగు విద్యుత్ దీపాలతో వివిద రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ గ్రామోత్సవంలో అయ్యప్పస్వామి మాలధారులతో శ్రీ అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది, గ్రామంలో పురవీదులగుండా గ్రామోత్సవం నిర్వహించారు. చిన్నారులు యువతులు జ్యోతులు పట్టుకొని గ్రామోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆలయ కమిటీ సభ్యులు మాట్లడుతూ శ్రీ అయ్యప్పస్వామి దేవాల యం నిర్మాణం జరుగుచున్నది దాతలు ముందుకు వచ్చి వారికి తోచిన విదంగా సహాయ సహకారాలు అందించి దేవుని కృపకు పాత్రులు కావాలని కోరుచున్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ అయ్యప్పస్వామి

సిండికేట్‌నగర్‌లో ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టీనరోజు వేడుకలు

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు మా గుండెలో ఉంటారు, రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్.నాయకులు.

అనంతపురం రూరల్, డిసెంబర్21ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు మా గుండెలోనే ఉంటారని రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజ నేయులు యాదవ్ ,నాయకులు పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిజన్మదిన వేడుకలు అనంత రూరల్ మండ లం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో సర్పంచ్ అంజినేయులు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టీన రోజు సందర్భంగా గ్రామ సమీపంలో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ప్లెక్సీలను టిడిపి నాయకులు తోలగించడం జరిగిందని వారు కేవలం ప్లెక్సిలను మాత్రమే తొలగించారు తప్ప జగన్‌పైన మాకు ఉన్న అభిమా నం,ప్రేమను తొలగించాలేరు కాద జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు మా గుండెలోనే ఉంటా రన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను రూరల్ మండలం సిండికేటనగర్‌లోని నాయకులు,కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగన్నన్న నూరేళ్ల ఆరోగ్య ంగాను,కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకో వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు వైస్ జగన్ మోహ న్‌రెడ్డి పాలనంత రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకా లు తీసుకవచ్చి వాటిని అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలోవైసిపినాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగన్ పుట్టిన రోజు సందర్భంగా సిండికేట్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు..జగన్న నూరేళ్ళు సంతోషంగా జీవించాలి

సోములదొడ్డి వైసిపి నాయ కులు ఎర్రగుంట్ల అంజనరెడ్డి.

అనంతపురం రూరల్, డిసెంబర్21ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడు కలు సోములదొడ్డి వైసిపి నాయకులు ఎర్రగుంట్ల అంజనరెడ్డి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి,వైకాపా అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను రూరల్ మండలం సోములదొడ్డి గ్రామంలోని నాయకులతో కలసి ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగన్నన్న నూరేళ్ల ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు వైస్ జగన్ పాలనంత రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించడం జరిగిందన్నారు. ముఖ్యమం త్రిగా జగన్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకవచ్చి వాటిని అమ లు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పుట్టిన రోజువేడుకలలో పాల్గొన్న దృశ్యం.

మినర్వా పాఠశాలలో గణిత దినోత్సవం వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

.స్థానిక అశోక్ న గర్‌లోని మినర్వా పాఠశాలలో శ్రీనివాసరామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక రకాల గణిత నమూనాలను తయారు చేసి తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా వాటిని తిలకించిన పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

వైసిపి అనుబంధ సంఘాల అధ్యక్షుల నియామకం

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేశారు. యువ జన విభాగం జిల్లా అధ్యక్షునిగా చంద్రశేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా శ్రీదేవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా మల్లెమీద నరసింహులు, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షునిగా సైఫుల్లా బేగ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షునిగా చంద్రశేఖర్ యాదవ్, ఆర్‌టిఐ వింగ్ అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా బాకే హబీబుల్లా, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా ఓబిరెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షునిగా ఉమాపతి, కల్చరల్ విభాగ అధ్యక్షునిగా నాగరాజు, సోషల్ మీడియా వింగ్ నరేంద్రనాథ్‌రెడ్డి, బూత్ కమిటీల విభాగం అధ్యక్షులుగా ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులుగా రమేష్‌బాబులను అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి నియమించారు. అదే విధంగా రైతు విభాగం అధ్యక్షులుగా నారాయ ణరెడ్డి (శింగనమల), బిసి సెల్ జిల్లా అధ్యక్షులుగా కురుబ దేవేంద్ర సిజల (ఉరవకొండ), క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ప్రసాద్‌బాబు(గుంతకల్లు), పంచాయితీరాజ్ విభాగం అధ్యక్షులుగా యోగేందర్‌రెడ్డి (ఉరవ కొండ), మున్సిపల్ వింగ్ అధ్యక్షులుగా సుంకన్న (గుంతకలు), వాలెంటీర్ వింగ్ ధనుంజయ (ఉరవకొండ), వాణిజ్య విభాగం అధ్యక్షులుగా రేవన్న (కళ్యాణ దుర్గం), చేనేత విభాగం నాగప్ప(రాయదుర్గం), అంగన్‌వాడీ విభాగం సం ధ్యరాణి (కళ్యాణదుర్గం), ఐటివింగ్ రాజశేఖర్‌రెడ్డి (గుంతకల్లు), దివ్యాం గుల విభాగం ఉపేంద్రగౌడ్ (తాడిపత్రి), డాక్టర్ విభాగం బొమ్మయ్య (కళ్యాణ దు ర్గం), పబ్లిసిటీ వింగ్ అధ్యక్షునిగా విజయభాస్కర్‌రెడ్డి (ఉరవకొండ) లను నియమిస్తూ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

1.	Tender Notice No	**210/2024-25/EE/TO to 233/2024-25 /EE/TO/General Funds**
2.	Scope of work	Construction of CC Road & Drains, Engaging of S&D of Coconut Brooms, Supply & Fixing of Submersible Pump & GI Pipe Line & Providing of CC Patches
3.	No. of Works	**24 Nos.**
4.	Estimate Cost Ranging	**Rs. 1.38 to 200.00 Lakhs**

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.

sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షీదారురాలు అయిన కె.ఎస్తేర్, భర్త : పి.జ్ఞానసుందరం, రిటైర్డ్ ఎంప్లాయి, డోర్ నెం: 11/881, అరవిందనగర్, అనంతపురం అనువారు బి.అనంతమ్మ, భర్త : లేట్ జి.వీరయ్య, రాజహంస రెసిడెన్సీ అపార్టుమెంటు, అనంతపురము. ఆమె వద్ద నుండి ఈ క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేస్తున్నారు. అందులకు ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు గానీ, అభ్యంతరాలు గానీ ఉన్నచో ఈ క్రింద కనబరచిన చిరునామాలో కానీ ఫోన్ నెంబరుకు గానీ 7 రోజుల లోపల సంప్రదించవలెను. అట్లు కానిచో మా కక్షీదారురాలు పై చెప్పిన ఆమె వద్ద నుండి విక్రయ రిజిష్టరు పొందెదరని ఈ ప్రకటన ద్వారా తెలియచేయుచున్నాము.

షెడ్యూలు

అనంతపురం రి॥డి॥ అనంతపురం సబ్॥డి॥ కి చేరిన అనంతపురం టౌను మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆస్తి వివరం

వార్డు	టి.యస్.నెం.	ఎ.సి.	ఎ.సి.	డోర్ నెం.	Asst. No
పాత - 4	2678/1	0.76 పైకి	0.07 పైకి	పాత-నిల్	నిల్
క్రొత్త - 8				క్రొత్త - 171	2370
సరిక్రొత్త- 11				సరిక్రొత్త - 304	9676

ఈ వివరములు కలిగిన డోర్ నెం. 11/304(New డోర్ నెం. 11/880, Asst. No: 34889) గల ఇల్లుకు చెక్కుబంది : తూర్పు : వి.ఇజ్రాయేల్ గారి ఇల్లు మరియు ఇతని కుమారులు ఇల్లు, దక్షిణం : డి.కుళ్లాయమ్మ గారి ఇల్లు, పడమర: డోర్ నెం. 11/881 గల జ్యోతి గారి ఇల్లు ప్రస్తుతం కె.ఎస్తేరు గారి ఇల్లు. ఉత్తరం : రోడ్డు, కొలతలు : తూర్పు-పడమర: 14 అ॥ లేక 4.27 మీటర్లు, ఉత్తరం - దక్షిణం : 100 అడుగులు లేక 30.52 మీటర్లు

V.J.Ravikumar, Advocate, Anantapuramu, Cell : 94404 48591

ప్రాణాలు పోతున్నా..! నిర్లక్ష్యం వీడరా

- పారిశుద్ధ్య నిర్వహణపై కౌన్సిలర్ల ఆగ్రహం

- డెంగూ బారినపడి విద్యార్థి మృతి చెందాడని కౌన్సిల్‌మీట్‌లో కౌన్సిలర్ నాగరత్న ఆగ్రహం

కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ భవాని

మాట్లాడుతున్న కౌన్సిలర్ లింగన్న

గుంతకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిపడి చనిపోతున్నా నిర్లక్ష్యం వీడరా అని 17వవార్డు కౌన్సిలర్ నాగరత్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వార్డులో నాలుగు రోజులకు ఒకసారి కూడా పారిశుద్ధ్య పనులు జరగడంలేదని చైర్‌పర్సన్ భవాని, కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌ను నిలదీశా రు. శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యా లయంలోని కౌన్సిల్ సమావేశభవనంలో చైర్‌పర్సన్ భవాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారి శుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని డ్రైనేజీలు శుభ్రం చేయకపోగా దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడం లేదన్నారు. దీంతో దోమలు అధికమై ప్రజలు డెంగూ, మలేరియా వ్యాధుల బారినపడు తున్నారని పేర్కొన్నారు. గత మూడు రోజుల క్రితం 17వవార్డుకు చెందిన గురుదీక్షిత్ అనే 11 ఏళ్ల విద్యార్థి డెంగూ బారినపడి మృతి చెందాడని కౌన్సిల్‌మీట్‌లో అగ్రహం వ్యక్తం చేశారు. క్లాప్ ఆటోలు పనిచేయకపోవడంతో పారిశుద్ధ్యం కొంత లోపించిన మాట వాస్తవమేని ఇక ముందు అలా జరగకుండా చూస్తామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. చెత్త బండ్లు రోజూ తిరగకపోవడంతో చెత్త కుండీల్లో వేసిన చెత్త రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతోందని కౌన్సిలర్ కృపాకర్ అన్నారు. 32వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ మాట్లాడుతూ డ్రైనేజి, సిసి రోడ్ల నిర్మాణానికి గాను రెండేళ్ల క్రితం టెండర్లు పూర్తయ్యాయని ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదన్నారు. అలాగే రోడ్లకు వేస్తున్న ప్యాచ్‌వ ర్కులు సక్రమంగా వేయడం లేదని వాపోయారు. ఎప్పుడూ లేని విధంగా వైసిపి కౌన్సిలర్లపై అధికారులు పక్షపాతంగా వ్యవహరి స్తున్నారని 7వవార్డు కౌన్సిలర్ లింగన్న ఆరోపించారు. 36వవార్డులో చెట్లు ఏపుగా పెరగడం వల్ల విషసర్పాలు తిరుగుతున్నాయని చెట్లను తొలగించాలని ఆ వార్డు కౌన్సిలర్ జింకల సుజాత కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్, ఎంఇ లీలాకృష్ణప్రసాద్, డిఇ సురేష్, రెవెన్యూ ఆఫీసర్ తారక్‌నాథ్, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ అబ్దుల్‌సత్తార్, ఏఇ హరికృష్ణ, ఆర్ఐలు ఎర్రిస్వామి, రామాంజినేయులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోవిందరావు, హరినాథ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కేటిఎస్ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ డిగ్రీ కళాశాలలో రేపటి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పత్తికొండ వృక్ష శాస్త్ర అధ్యాపకులు యమ్.రామకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాఘురామమ్మూర్తి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్ప గణిత శాస్త్ర అతిపిన్న వయసులోనే ప్రపంచ స్థాయికి ఎదిగిన గణిత శాస్త్రవేత్త అని ఆయన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు గణితంలో ప్రావీణ్యతను సాధించాల న్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ గణిత మేధివి, అద్భుత ప్రజ్ఞావంతుడూ శ్రీనివాస జయంతిని మనం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామని, ఒక వ్యక్తి గురించి మనమందరం స్మరించుకుంటు న్నామంటే ఆయన గణితంలో చేసిన కృషి కారణమని, ఒక మనిషి రొటీన్‌కు బిన్నంగా విన్నూత్నంగా ఒక పనిచేసినప్పుడు పదిమందిని ఆకర్షిం చగలుగు తారని, అలాంటివారిని సమాజం కలకాలం గుర్తించుకుంటుందని తెలిపారు. ఈ రోజు గణితంలో బారతదేశం పురాణ బాండాగారమని, ఒకప్పుడు ఆర్యభట్ట ఖగోళ శాస్త్రంలో ప్రపంచానికి దిక్సూచి అయినారని, ఆది శంకరాచా ర్య శ్రీనివాస రామానుజన్ 32సంవత్సరాలే జీవించినా, మహోన్న తుల నైనారని, ప్రపంచాన్ని ప్రభావితం చేశారని, ఎంత కాలం జీవించామన్నది కాదని, ప్రధానం ఎంత గొప్పగా బ్రతికామన్నదే ప్రధానమని వారిని స్ఫూర్తివ ంతమైన జీవితాలని వారు సూచించిన వాటిని మనం అభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ సృష్టిలో 64లక్షల జీవరాజుల్లో మనిషి ఒక ప్రాణి అని గణితా న్ని మనిషి తనకు అనుకూల ంగా మలుచుకొని తన ఎదుగు దలకు గణితాన్ని ఉపయోగి ంచుకొని ఎన్నో సాధించగ లిగాడని, సనా తన ధర్మంలో నవగ్ర హాల కాలా నికి సంబం ధించి లెక్కలు ఉన్నాయని, ప్రస్తుతం నాసాలో కూడా మన క్యాలెండర్ ఉండడం అనేది భార తీయుల గణిత శాస్త్ర మేధస్సుకి తార్కాణమని అన్నాడు. ప్రపంచానికి చదరంగాన్ని సున్నాను అందించిన ఘనత భారతీయులదేనని, గణితంపై భారతీ యులకు ఉన్నంత పట్టు ప్రపంచంలో మరెవరికి లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి సంబంధించిన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులుని మరియు కళాశాల పూర్వ అధ్యాపకుడు రామకృష్ణను ఘనంగా సన్మానించారు. కళాశాల సీనియర్ గణితశాస్త్ర అధ్యాకులు గురుమూర్తి, ఎన్సిసి సీటిఓ కిరణ్, అధ్యాపకులు ఫరీసా, బాబు, విజయ్‌కుమార్, ప్రసాద్, దేవదాస్ సునీల్ కన్నా, వినోద్, మల్లికార్జున, లీలావతి, నాగమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. నారా యణ, కోదండరాములు, నాగప్ప, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థి నాయ కులు కొట్రేష్, కుమార్‌నాయక్, అంజి, బంగి శివ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక్క బెల్ట్ షాపు అయినా క్లోజ్ చేశారా..?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వేణురెడ్డి వెన్నుపోటు రాజకీయాలు చేయమని సెటైర్

మాట్లాడుతున్న వేణు రెడ్డి

హిందూపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త రాష్ట్రంలో మద్యం బెల్ట్ షాప్‌లను ఎక్కడా నిర్వహించరాదని, ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్మరాదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న పత్రికా ప్రకటనలు ఆచరణలో ఎక్కడ..? అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు వేణురెడ్డి సూటిగా ప్రశ్నించారు. సీఎం చెబుతున్న మాటలు వింటుంటే పరోక్షంగా బెల్ట్ షాపు పెట్టుకోవచ్చని ఎమ్మార్పీల కంటే ఎక్కువ రేటుకు అమ్ముకోవచ్చని సూచిస్తున్నట్లు ఉందని వ్యంగ్యంగా విమర్శించారు. ఇప్పుడు కూడా హిందూపురంలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు అమ్ముతున్నారు.. కావాలంటే చూపిస్తానని అన్నారు. ఒక బెల్ట్ షాప్ అయినా ఎక్కడైనా తీసి వేయించారా అని నిలదీశారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్మెంట్ అతీ గతి లేదని రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థుల పరిస్థితి ఏంటని అన్నారు. పిల్లల చదువు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది అన్నారు.

బాలయ్య సినిమాల్లో హీరో లాగా రాజకీయా ల్లో కూడా హీరో లాగా ఉండి అక్రమ కేసులు బనయించరాదని కోరారు. చిలమత్తూరు మండలంలో టిడిపి కన్వీనర్ వైసీపీకి చెందిన కార్యకర్తపై దాడి చేయడమే కాకుండా బాధితుడి పైనే అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టించి జైల్లో వేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు అదుపులో ఉన్న వైసీపీ కార్యకర్తపై టిడిపికి చెందిన వారు మూకు మ్మడిగా 100 మంది పోలీ సుల ఎదురుగానే దాడి చేశా రని ఆరోపించారు. ఎమ్మె ల్యే పిఎలు దగ్గరుండి కేసులు పెట్టించారని విమర్శించారు. టైం ఎప్పుడు ఒకేలా ఉండదు.. వచ్చేది వైసిపి ప్రభుత్వమే.. మీరు పెడుతున్న అక్రమ కేసులను చూస్తు ంటే మేము కూడా కౌంటర్ చేస్తామని హెచ్చరించారు. ఇకనైనా ఇక్కడితో ఆపేయాలని టీడీపీ కి సూచించారు. ముఖ్యంగా మా పార్టీకి చెందిన వారే కొందరు మేము ఇక్కడ ఉండకుండా బెంగళూరుకు వెళ్లి పోతామని.. ఏదేదో వాగుతున్నారు అని విమర్శి ంచారు. ఇంటి దొంగల నుద్దేశించే చెబుతు న్నానని టిడిపి ఇక్కడికి వచ్చా మన్నారు. తాము వెన్ను పోటు రాజకీయాలు చేయమని ము క్కుసూటి రాజకీయా చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఇన్చార్జి దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్ జబి వుల్లా ఉన్నారు.

దేశానికి దిక్సూచిలా జగన్ సంక్షేమ పథకాలు

- అనంత వెంకటరామిరెడ్డి - ఘనంగా వైకాపా కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలు

వైసీపీ జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఐదేళ్లపాలనలో దేశానికే దిక్సూచిలా నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నిలిచాయని, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, మేయర్ మహ్మద్ వసీంలతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడు తూ.. సంక్షేమం, అభివృద్ధిని ప్రజల గుమ్మం ముంగిటకే తీసుకొచ్చిన ఘనత వైఎస్. జగన్‌కే దక్కిందన్నారు. గతంలో పనులు కావాలంటే ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉండేదని, ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ బాధ్యతలు చేపట్టిన వెంటనే వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమాన్ని తీసుకెళ్లారని గుర్తు చేశారు. వైఎస్.జగన్‌చేసిన అభివృద్ధి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉందన్నారు. అయితే కూటమి నేతలు ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. ఆరు నెలల కూటమి పాలనలోనే ప్రజలంతా జగన్ ఉంటేనే బాగుండేదంటూ స్వచ్ఛందంగా తెలియజేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా వైసీపీ ప్రజా పక్షంగానే ఉంటుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము ముందుండి పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తె లియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమిష్టిగా కృషితో అభివృద్ధి పథంలో నడిపించాలి

మొదటిపేజి తరువాయి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న కార్యక్రమాలన్నీ విజయవంతంగా చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు కార్యక్రమంలో ఎంపీపీలు రమణారెడ్డి, చక్రవర్ధన్ రెడ్డి, ఎం కవిత, ముదిగుబ్బ ఎంపీపీ పలు సమస్యలను సమీక్ష సమావేశంలో విన్నవించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, డ్వామా విజయేంద్రప్రసాద్, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జునప్ప ,డిపిఓ సమంత, ఎస్ఇ పిఆర్ మురళీకృష్ణ , స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

బిటిపికి కృష్ణ జలాల తరలింపుకు చంద్రబాబు నాయకత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజి తరువాయి... నిర్మించిన కట్టడాలతో బిటిపికి నీటి కొరత ఏర్పడిందని వివరించారు. రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితిని 2014-19లో అప్పటి సీఎం చంద్రబాబుతో చర్చించి జీడిపల్లి నుంచి కృష్ణ జలాల తరలింపుకు ఒప్పించడం జరిగిందన్నారు. ఎన్నో అడ్డంకులను అధిగమించి ఆయనే ఈ పనులకు రూ.968 కోట్లు మంజూరు చేసి పనులుప్రారంభించారని వివరించారు. టిడిపి పాలనలో 35 శాతం పనులు జరగ్గా 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మాయమాటలతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర ద్రోహం చేసిందని విమర్శించారు. జగన్ ఐదేళ్ల పాలనలో తట్ట మట్టి ఎత్తలేదు, మీటరు కాలవ తవ్వలేదని ధ్వజమెత్తారు. అందుకే ఇలాంటి పాలనకు 2024లో ప్రజలు చమరగీతం పాడి టిడిపి కూటమి ప్రభుత్వానికి మరోసారి అధికారం అప్పగించారని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రికి ఈ ప్రాంతంపై ఉన్న అభిమానంతోపాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తాను అసెంబ్లీలో చేసిన విజ్ఞప్తి మేరకు అర్ధాంథరంగా ఆగిపోయిన పనులు పున:ప్రారంభానికి ఆయన అంగీకరించారని వివరించారు. చంద్రబాబుపై ప్రజలు పెట్టుకొన్న నమ్మకానికి అనుగుణంగా త్వరలో మళ్లీ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. శనివారం గుమ్మఘట్ట వెలుగు భవనంలో జరిగిన బిటిపి ఆయకట్టుదార్ల సంఘ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన కాలవ నాగరాజు, ఉపాధ్యక్షులు సుభాన్లతోపాటు సభ్యులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలోపలువురు ఆయకట్టుదారులతోపాటు ప్రజా ప్రతినిధులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

ఎట్టి పరిస్థితుల్లో ను బయట ఆహారాన్ని హాస్టల్లో కి అనుమతించవద్దు

- బీసీ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ - హాస్టల్ అపరిశుభ్రంగా ఉండడంతో వార్డెన్ పై మంత్రి ఆగ్రహం వ్యక్తం

- ఎం జె పి పాఠశాలలు ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి - విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత పై అడిగి తెలుసుకున్నారు

ఆహారం యొక్క రుచిని పరిశీలిస్తున్న మంత్రి సవితమ్మ

అపరిశుభ్రంగా ఉన్న గదులను పరిశీలిస్తూ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి

కొత్తచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త.

హాస్టల్స్ లో అన్ని గదులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు వచ్చే సీజన్ వ్యాధుల పైన అప్రమత్తంగా ఉండాలని ,ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం ను హాస్టల్ లోకి అనుమతించ వద్దని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ వార్డెన్ కి ఆదేశించారు సత్య సా యి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం గ్రామం లో ఉన్న ఎం జె పి బాలికల పాఠశాలను శనివారం మంత్రి సవితమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె హాస్టల్లో ఉన్న అన్ని గదులను ,మరుగుదొడ్లను పరిశీలించారు విద్యార్థులు కలిసి మీ ఉపాధ్యాయులు చక్కటి విద్యను బోధిస్తున్నారా లేదా , మీకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు హాస్టల్లో నీ గదులు అపరిశుభ్రంగా ఉండడ దంతో మంత్రి వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థు లకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలి వేడిగా ఉన్న ఆహారం విద్యా ర్థులకు వడ్డించాలి ,విద్యా ర్థులకు వచ్చే జ్వరం తలనొప్పి తదితర లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తీసుకువెళ్లి వైద్య సేవలందించా లన్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారాన్ని అనుమ తించొద్దని వార్డెన్ కి సూచించారు అనంతరం పాఠశాలలోని విద్యార్థుల హాజరు ,సిబ్బంది హాజరు , భోజనం మెనూ , తదితర రికార్డ్స్‌ను మంత్రి పరిశీలి ంచారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

'సామాజిక' సాయం..కన్నీళ్లు తుడిచే యత్నం..!

బాధితునికి సాయమందిస్తున్న దాతలు

తాడిపత్రి, డిసెంబరు 21, ప్రభాతవార్తః తమ ఆశలకు ప్రతిరూపమైన కుమారున్ని రోడ్డు ప్రమాదంలో కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబానికి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సాయమందించి కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేసింది. ఉన్న కొద్దిపాటి సొమ్ముతో పాటు రూ.8 లక్షలకు పైగా అప్పులు చేసినా కన్న కొడుకు దక్కలేదనే ఆవేదనతో ఉన్న ఆ బాధిత కుటుంబానికి శనివారం రూ. 48,000 లు ఆర్థిక సాయమందించి ఆ సంస్థ అండగా నిలబడింది. తాడిపత్రిలోని కృష్ణాపురం 4వ రోడ్డులో నివసిస్తూ రాయలచెరువు పీహెచ్‌సీలో చిరుద్యోగిగా విధులు నిర్వహిస్తున్న నారాయణస్వామి కుమారుడైన మెడికో విద్యార్థి గోపీకృష్ణ ఇటీవల కర్నూలులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. కుమారుడి వైద్యం కోసం ఆర్థికంగా చితికిపోయిన ఆ కుటుంబానికి బాసటగా నిలవా లనే ఉద్దేశంతో ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సభ్యులు నారాణస్వామికి ఈ ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గుర్రప్ప, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, కన్వీనర్ నారబోయిన శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణరావు, ఉపాధ్యక్షులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

తగ్గపర్తి గ్రామంలో రైతు సదస్సు.. వ్యవసాయ ప్రదర్శన

- కృషి విజ్ఞాన శాస్త్ర వేత్తలు

మెమెంటోలను అందజేస్తున్న గ్రామ సర్పంచు మౌనిక

మాట్లాడుతున్న శాస్త్రవేత్త

బెలుగుప్ప, డిసెంబర్ 21 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో తగ్గపర్తి గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన అవగాహన సదస్సును శనివారం ఎన్‌జి రంగ వ్యవసాయ క్షేత్ర ప్రధాన శాస్త్ర కెఎస్.రెడ్డి కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ నారాయణస్వామి, చిరుధాన్యాల శాస్త్ర వేత్త మాధవిలత, చెన్నరాయుడుల, గ్రామ సర్పంచు మౌనిక అధ్యక్షత వహించగా, జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి ఎన్ఎస్ కళాశాల విద్యార్థులు వ్యవసాయానికి సంబం ధించిన గూబనపల్లి, తగ్గపర్తి గ్రామాల్లో రైతులతో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి రబి సీజన్‌లో వేసే పంటలపై వారికి అవగాహన కల్పించారు. రైతులకు మెలు కువలను నేర్పించారు. ప్రతి విద్యార్థి రైతును తీసుకెళ్లి వారు చేసే పద్దతుల ద్వారా వారికి తెలియజేస్తూ ప్రతి సంవత్సరం నల్లరేగడి నేలల్లో వేస్తున్న శనిగ పంటపై, రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతు ందని, సేంద్రీయ ఎరువులనే వాడాలని వారికి తెలియజేశారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యాల పట్ల ఈ 9 నెలల్లో పొలాన్ని దుక్కి, ఖరీఫ్‌లో చిరుధా న్యాలు కొర్ర, సజ్జ వంటి పంటలు వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. వ్యవసాయ పాత పద్దతుల ద్వారా, కొత్త పద్దతుల ద్వారా వ్యవసాయం చేయాలని వారికి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో వ్యవసాయం మీద ఆధారపడి జీవనోపాధి ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులకు వివరించారు. ఈ రబి సీజన్‌లో వేసే పంటలకు ఉపాధి కూలీలను, వ్యవసాయ క్షేత్రం లోకి పని కల్పించాలని గ్రామ రైతులకు తెలియజేశారు. కొత్తవంగడాలు శాస్త్రవేత్తలు సృష్టించడం వల్ల ఆహార భద్రత ఎక్కువగా ఉందని తెలిపారు. ఆహార భద్రతో పాటు సమీకృత భద్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయంలో ప్రతి రైతు సేంద్రీ య ఎరువులనే వాడాలని తెలిపారు. అనంతరం మం డలంలో ఈ క్రాప్ బుకింగ్ ప్రతి ఒక్కరూ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ రబిలో వేసిన పంటలకు ఈకెవైసిపి చేసుకోవా లని, దుద్దేకుం ట, కాలువపల్లి గ్రామాల్లో రైతులు వేసిన పంటలను పరిశీలిం చారు. టమోటా, వరి పంట, పప్పుశనగ, మామి డిపంటకు, వాతావరణ భీమా ఈ నెల 31 వరకు ఉంటుం దని తెలిపారు. వ్యవసాయ కార్యాల యా లకు కూడా రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచు మౌనిక అధికారుల కు, శాస్త్రవేత్తలకు శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆపరేటివ్ అధ్యక్షులు వెంకటనాయుడు, రాధకృష్ణ, ముచ్చుమర్రి ఎరిస్వామి, వన్నూరు స్వామి, గూమనపల్లి రైతులు తగ్గపర్తి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం

బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

తాడిపత్రి, డిసెంబరు21, ప్రభాతవార్తః కుటుంబానికి ఆసరాగా ఉన్న వ్యక్తి ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆపన్న హస్తం అందించి ఆదుకున్న సంఘటన శనివారం పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడులో చోటు చేసుకుంది. ఈ నెల 18న బోయరెడ్డిపల్లి సమీపంలోని అంబూ జా(పెన్నా) సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో క్రిష్టిపా డుకు చెందిన శివ కేశవ ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. దీంతో ఆ కుటుంబానికి సాంత్వన చేకూర్చడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. మృతుని కుటుంబానికి తక్షణ సాయం కింద రూ. 1 లక్ష చెక్కును, 1.5 సెంట్ల ఇంటి పట్టాను ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ క్రిష్టిపాడుకు స్వయంగా వచ్చి అందించారు. ఆ కుటుంబ పోషణకు 2 ఎకరాల భూమిని కేటాయించడానికి స్థలాన్ని పరిశీలించమని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. సిమెంటు కంపెనీ నుంచి కూడా తగిన ఆర్థిక సాయమందేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆయనను కోరారు. మృతుని తల్లిదండ్రులు రామాంజినేయులు, లక్ష్మి, భార్య గీత, కుమారుడు మహదేవ్‌లను జేసీ పరామర్శించి, భరోసా కల్పించారు. ఇళ్లు మంజూరు, సామాజిక భద్రతా పింఛను మంజూరుతో పాటు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇతరత్రా సాయాన్ని కూడా అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు ఉషారాణి, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

బీడీ కార్మికులకు పక్కా గృహాలు కట్టించేందుకు ఎమ్మెల్యే జె.సి శ్రీకారం



ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని కడప రోడ్డులో 1994లో పట్టాలు పొందిన బీడీ కార్మికులకు తాజాగా ఆ స్థలాల్లో పక్కా గృహాలు కట్టించేందుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. గతంలో స్థలాలు రద్దు చేయడానికి వైసిపి నాయకులు ప్రయత్నించగా మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి బీడీ కార్మికుల తరుపున కోర్టుకు వెళ్లి స్థలాలను నిలబెట్టించారు. తాజాగా ఆ స్థలాల్లో పక్కా గృహాలు కట్టించేందుకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. కావునా 1994లో పట్టాలు పొందిన బీడీ కార్మికులు తక్షణమే పట్టాతో పాటు వారి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఇంటి స్థలం పత్రాలు లేదా డి.పట్టా లేదా స్థల ధృవీకరణపత్రం, పాన్‌కార్డు, కుల, ఆదాయ, ధృవీకరణపత్రాలు, ఆధార్ లింకు అయిన బ్యాంకు ఖాతా పాసుపుస్తకం నక లు, దరఖాస్తుదారుని తల్లిదండ్రులు, భార్య, భర్తల ఆధార్‌కార్డులు నకలు రెండు రోజుల్లో ఎమ్మెల్యే కార్యాలయంలో అందచేయాల నా న్నరు. మరిన్ని వివరాలకు కిరణ్ 7998 799499, జమీర్ 99857 92111, సోము 9441145966కు సంప్రదించాలన్నారు

నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

-నైపుణ్యత అభివృద్ధి సంస్థ అధికారి సివి ప్రతాప్‌రెడ్డి

ANDHRA PRADESH STATE SKILL DEVELOPMENT CORPORATION (APSSDC)

కార్యక్రమంలో పాల్గొన్న నైపుణ్యత అభివృద్ధి సంస్థ అధికారి సివి ప్రతాప్‌రెడ్డి

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వ్యాపార నిర్వహణ శక్తి, సామర్థ్యాలపై నగరంలోని స్థానిక నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయంలో 5 రోజుల పాటు జరిగిన అవగాహన కార్యక్రమాలు శనివారం ముగిశాయి.

ఈ సందర్భంగా నైపుణ్యత అభివృద్ధి సంస్థ అధికారి సివి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతను పారిశ్రామి కవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఇంటర్‌నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్టార్ట్ యువర్ బిజినెస్ పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక, పారిశ్రామికవేత్తగా ఎదగ డానికి కావాల్సిన మెళకువలు వ్యాపారం చేసుకునేందుకు కావాల్సిన విధి విధానాలు, వ్యాపార అభివ ృద్ధిలో అంశాలపై ఐఎల్ఓ శిక్షకులు, జిల్లా పరిశ్రమ ల శా ఖ అధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్ అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ శిక్షణ పొందిన యువతీ యువకులు పారిశ్రా మిక వే త్తలుగా రాణి ంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యు వతీ యువకులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ టీచర్ల పదోన్నతులకు సర్టిపికెట్ల పరిశీలన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ పాఠశాలలో పాఠశాల సహాయకుల పదోన్నతులు భర్తీ చేయడానికి తుది కామన్ సీనియారిటీ జాబితా 1:5 నిష్పత్తి డిఇఓ బ్లాగ్ ఉండడం జరిగిందని, కావున సీనియారిటీ జాబితాలోని అభ్యర్థులందరూ తమ సర్వీసును రిజిస్టర్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 23న అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాలని డీఈఓ ఎం.ప్రసాద్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.